**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేదీ : 9 అక్టోబర్, 2017.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : రిటైర్‌మెంటుకు 10 రోజుల ముందు టౌన్ ప్లానింగ్ డైరెక్టర్‌కు క్లీన్‌చిట్ ఇచ్చిన వారెవరో తేల్చాలని కోరుతూ...**

రాష్ట్ర కంట్రీ అండ్ టౌన్ ప్లానింగ్ మాజీ డైరెక్టర్ జి.వి.రఘు ఆదాయానికి మించి వందలకోట్లు ఆస్తులు కలిగి ఉన్నాడని ఎసిబి దాడులు చేసి కేసులు నమోదు చేసింది. ఆయనపై విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ గతంలో కేసులు నమోదు చేసి ఉంది. ఎసిబి దాడులకు కొద్ది రోజులకు ముందు జి.వి.రఘుకు మున్సిపల్ శాఖ క్లీన్‌చిట్ ఇవ్వడం అనేక అనుమానాలకు అవకాశం ఇస్తోంది. పరిపాలనలో నిజాయితీ, పారదర్శకత, గుడ్ గవర్నెన్స్ గురించి నిత్యం మాట్లాడుతున్న ప్రభుత్వం ఈ క్లీన్‌చిట్ ఎలా ఇచ్చిందో తేల్చాలని ప్రజలు కోరుతున్నారు. టౌన్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసే ఒక ఉన్నతాధికారి ప్రభుత్వ పెద్దల అండ లేకుండానే వందలకోట్ల రూపాయిలు సంపాదించడం సాధ్యం కాదన్న అభిప్రాయమూ ఉంది. అందువల్లే ఆయనకు క్లీన్‌చిట్ లభించిందన్న వాదన సాగుతున్నది. ఈ విషయమై విచారించి వాస్తవాలు ప్రకటించాలని రఘుకి క్లీన్‌చిట్ ఇవ్వడం వెనుక ఎవరున్నా నిగ్గు తేల్చాలని కోరుతున్నాం. అలా తేల్చి వారిపై తగు చర్యలు తీసుకుంటేనే ప్రభుత్వం చెప్పే మాటలకు అర్థం ఉంటుంది. పెద్దల అండతోనే అవినీతి జరిగినట్లు ప్రజలు భావించాల్సి వస్తుంది.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి